ఘనంగా జగ్జీవన్‌రామ్ జయంతి

నివాళులర్పించిన నాయకులు, అధికారులు, ప్రజాప్రతినిధులు

మణికొండ: మాజీ ఉప ప్రధాని, బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బాబుజగ్జీవన్‌రామ్ 117వ జయంతిని మణికొండ, నార్సింగి మున్సిపాలిటీల పరిధిలో శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. మణికొండ, నెక్నాంపూర్, కోకాపేట, నార్సింగి, ఖానాపూర్ తదితర గ్రామాల్లోని ఆయన విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయా కార్యక్రమాల్లో మణికొండ మున్సిపల్ చైర్మన్ కె. నరేందర్‌ముదిరాజ్, వైస్ చైర్మన్ కె.నరేందర్‌రెడ్డి, నార్సింగి మున్సిపల్ కమిషనర్ టి. ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, నార్సింగి మున్సిపల్ కౌన్సిలర్ పత్తి శ్రీకాంత్‌రావు, ఎమ్మార్పీఎస్ నాయకులు మిలట్రీ జంగయ్య, పి.గణేశ్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో..

బండ్లగూడ: పీఆర్టీయూటీఎస్ రంగారెడ్డి జిల్లా ఆధ్వర్యంలో అధ్యక్షుడు కన్నయ్యగారి గోవర్ధన్ యాదవ్ హైదర్షాకోట్‌లో జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సామల మహేందర్‌రెడ్డి, రాష్ట్ర పత్రికా సంపాదక వర్గ సభ్యుడు కృష్ణారెడ్డి, గండిపేట మండల ప్రధాన కార్యదర్శి బి.నర్సింహులు, షాబాద్ మండల అధ్యక్షుడు సుదర్శన్, శేరిలింగంపల్లి మండలాధ్యక్షుడు హనుమంతు, మొయినాబాద్ గౌరవాధ్యక్షుడు రాములు, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి, సీపీఎస్ నాయకులు, రాష్ట్ర నాయకులు దర్శన్‌గౌడ్, రాష్ట్ర బాధ్యులు నరేందర్, శ్రీనివాస్‌రెడ్డి, ఆంజనేయులు, మాణిక్యం, జంగన్న, బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ సూపరింటెండెంట్ పెంటయ్య, రాములు తదితరులు పాల్గొన్నారు.

కాళీమందిర్ చౌరస్తాలో..: బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కాళీమందిర్ చౌరస్తాలో జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

హిమాయత్ సాగర్‌లో..

హిమాయత్‌సాగర్‌లోని బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం వద్ద కార్పొరేషన్ కమిషనర్ బి.శరత్‌చంద్ర ఆధ్వర్యంలో చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జేఏవో కృష్ణయ్య, ఏఈఈ రాజ్‌కుమార్, శానిటరీ ఇన్‌స్పెక్టర్, జూనియర్ అసిస్టెంట్లు, బిల్ కలెక్టర్లు, కంప్యూటర్ ఆపరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

బండ్లగూడలో..

కాళీమందిర్ చౌరస్తాలోనూ నిర్వహించారు. డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్‌రెడ్డి, నాయకులు మహేందర్‌మాదిగ, ప్రేమ్‌కుమార్‌గౌడ్, నరేందర్, సంగారెడ్డి, ఖాజా, టింకురెడ్డి, కార్పొరేటర్లు చంద్రశేఖర్, శ్రీనాథ్‌రెడ్డి, అస్లాం తదితరులు జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

జయశంకర్ వ్యవసాయ, కొండా లక్ష్మణ్ ఉద్యాన విశ్వవిద్యాలయాల్లో ..

ఏజీవర్సిటీ: రాజేంద్రనగర్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం, కొండా లక్ష్మణ్ ఉద్యాన విశ్వవిద్యాలయంలో జగ్జీవన్ రామ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయా కార్యక్రమాల్లో విశ్వవిద్యాలయాల అధికారులు, బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో

రాజేంద్రనగర్: రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని ఆయా ప్రాంతాల్లో జగ్జీవన్ రామ్ విగ్రహాలతో పాటు చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. జయంతోత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఆరాంఘర్ చౌరస్తా, బుద్వేల్ చౌరస్తాలో, అరుంధతి వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలోనూ నిర్వహించారు. ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్, కార్పొరేటర్లు అర్చన జయప్రకాశ్, తోకల శ్రీనివాస్ రెడ్డి, సంగీత గౌరీ శంకర్, టీడీపీ నాయకులు మ్యాడం రామేశ్వర్ రావు, కె.ఎస్.దానం, కోరని బాల్‌రాజ్, కోరని శ్యామ్, సదానంద్, క్రాంతి కుమార్, అడ్వకేట్ ప్రసాద్, బుక్క వేణుగోపాల్, సంతోష్ గౌడ్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నవయువయూత్ క్లబ్ ఆధ్వర్యంలో..

మైలార్‌దేవ్‌పల్లి: నవయువయూత్ క్లబ్ ఆధ్వర్యంలో జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు ఏర్వకుమారస్వామి, ఉపాధ్యక్షులు రమేశ్‌రెడ్డి, మల్లేశ్, ప్రవీణ్, రాజేశ్, నరసింహ, శివ, శ్రీను తదితరులు పాల్గొన్నారు.


మణికొండలో నివాళులర్పిస్తున్న చైర్మన్, వైస్ చైర్మన్లు


నెక్నాంపూర్‌లో బీజేపీ, బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులు..


నివాళులర్పిస్తున్న యూత్ క్లబ్ సభ్యులు


బుద్వేల్‌లో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు


వ్యవసాయ విశ్వవిద్యాలయంలో వేడుకల్లో పాల్గొన్న అధికారులు, సిబ్బంది


హైదర్షాకోట్‌లో రంగారెడ్డి జిల్లా పీఆర్టీయూటీఎస్ అధ్యక్షుడు కన్నయ్యగారి గోవర్ధన్‌యాదవ్ తదితరులు


బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో కమిషనర్ శరత్‌చంద్ర తదితరులు..

నేడు బీజేపీ ఆవిర్భావ దినోత్సవం

మణికొండ: బీజేపీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఈ నెల 6న (నేడు) నిర్వహించనున్నట్లు మణికొండ, నార్సింగి మున్సిపాలిటీల పార్టీ అధ్యక్షులు సి.బీరప్ప, సీహెచ్. భిక్షపతియాదవ్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ప్రతి వార్డు, నాయకులు, కార్యకర్తల తమ గృహాలపై పార్టీ జెండాను ఆవిష్కరించి ఘనంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. అలాగే నార్సింగి మున్సిపాలిటీ పరిధిలో 'లంచ్‌పే చర్చా' కార్యక్రమం నిర్వహిస్తామని, ప్రతి నాయకుడు, కార్యకర్త తమ ఇంటినుంచి భోజనం తీసుకుని మంచిరేవులలోని జైపాల్‌రెడ్డి కార్యాలయం వద్దకు రావాలని కోరారు. సాయంత్రం 5 గంటలకు మంచిరేవుల నుంచి నార్సింగి వరకు పాదయాత్ర నిర్వహిస్తామని పేర్కొన్నారు.

బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశం..

మణికొండ: నార్సింగి మున్సిపాలిటీ కేంద్రంలోని కేవీఎంఆర్ ఫంక్షన్‌హాల్‌లో ఈ నెల 6న (నేడు) ఉదయం 10 గంటలకు బీఆర్ఎస్ ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించనున్నట్లు మున్సిపల్ వైస్ చైర్మన్ జి.వెంకటేశ్‌యాదవ్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. మీటింగ్‌కు పార్టీ పార్లమెంట్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్, ఎమ్మెల్యే టి. ప్రకాశ్‌గౌడ్ ముఖ్య అతిథులుగా హాజరుకానున్నట్లు పేర్కొన్నారు. గండిపేట మండలపరిధిలోని మణికొండ, నార్సింగి, బండ్లగూడ మున్సిపాలిటీల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

రోడ్లపై చెత్త వేయొద్దు


స్వచ్ఛభారత్‌లో భాగంగా స్థానికులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న జీహెచ్ఎంసీ పారిశుద్ధ్య కార్మికులు

మైలార్‌దేవ్‌పల్లి: రోడ్లపై ఎక్కడ పడితే అక్కడ చెత్త వేయవద్దని రాజేంద్రనగర్ జీహెచ్ఎంసీ అధికారులు సూచించారు. రాజేంద్రనగర్ ఉప కమిషనర్ ఆదేశాల మేరకు సర్కిల్‌లో చెత్తను వేసిన ప్రదేశాల్లో రంగోళి కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలోని మైలార్‌దేవ్‌పల్లి విలేజ్, పద్మశాలీపురం, వైంబేకాలనీల్లో చెత్త వేసిన ప్రదేశాల్లో ముగ్గులు వేసి అవగాహన కల్పించారు. అనంతరం జీహెచ్ఎంసీ అధికారులు మాట్లాడుతూ.. రోడ్లపై చెత్తను వేయడం ద్వారా అనేక రోగాలు వచ్చే అవకాశం ఉంటుందన్నారు. అంతేగాకుండా చెత్తను పశువులు తిని అనారోగ్యంతో చనిపోతున్నాయని ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో జీహెచ్ఎంసీ శానిటేషన్ సూపర్‌వైజర్ సామేష్, సీవోయూఏస్ విజేయందర్, ఎస్ఎఫ్ఏలు అశోక్, జాషువా, సంగీత, మహేందర్ పాల్గొన్నారు.

రంజిత్ రెడ్డిని కలిసిన నాయకులు


రంజిత్‌రెడ్డితో శివ ముదిరాజ్

రాజేంద్రనగర్: చేవెళ్ల పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డిని తెలంగాణ ప్రైవేట్ ఉద్యోగ జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ పిట్టల శివ ముదిరాజ్ ఆధ్వర్యంలో శుక్రవారం కలిసి సన్మానించారు. సతీశ్ కుమార్, అర్జున్ ముదిరాజ్, శ్రీనివాస్, మాణిక్యం, సందీప్ తదితరులు ఉన్నారు.

హెచ్‌సీయూ-ఏఎన్ఎస్ఐల ఒప్పందం



రాయదుర్గం: హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ, ఆంత్రోపాలజికల్ సర్వే ఆఫ్ ఇండియా (ఏఎన్ఎస్ఐ)ల మధ్య శాస్త్రీయ అవగాహన, అనుకూలమైన ఫలితాలను ప్రోత్సహించడానికి పరస్పర ఒప్పందం కుదిరింది. గచ్చిబౌలిలోని హెచ్‌సీయూలో శుక్రవారం వైస్‌చాన్స్‌లర్ ప్రొ.బీజేరావు, సీనియర్ ప్రొఫెసర్ పొదిలి అప్పారావు సమక్షంలో హెచ్‌సీయూ రిజిస్ట్రార్ డాక్టర్ దేవేష్ నిగమ్, ఆంత్రోపాలజికల్ సర్వే ఆఫ్ ఇండియా డైరెక్టర్ ప్రొఫెసర్ బివిశర్మ ఒప్పందంపై సంతకాలు చేశారు. కార్యక్రమంలో సీనియర్ ప్రొఫెసర్ ఆనంద్ కొండపి, స్కూల్ ఆఫ్ లైఫ్ సైన్సెస్ ఈన్, ఆర్ అండ్ సెల్ డైరెక్టర్ ప్రొఫెసర్ సామ్రాట్ సబాత్, ప్రొఫెసర్ హెచ్ఏ నాగరాజారామ్, ప్రొఫెసర్ బివిశర్మ, డాక్టర్ బిపి ఉరడే పాల్గొన్నారు.

మహిళ అదృశ్యం


యాదమ్మ

శంషాబాద్ రూరల్: ఇంటికి వెళ్లేందుకు బస్టాండ్‌కు చేరుకున్న మహిళ అదృశ్యమైన ఘటన మండల పరిధిలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. పాల్మాకులకు చెందిన యాదమ్మ(40) గత నెల 27న రాళ్లగూడలోని కోడలు వద్దకు వచ్చింది. తిరిగి శంషాబాద్ బస్టాండ్‌కు చేరుకుని ఇంటికి వస్తున్నట్లు భర్తకు ఫోన్ చేసింది. కాసేపటి తర్వాత ఫోన్ స్విచ్ఛాఫ్ అయింది. దీంతో భార్య గురించి కోడలుతో వాకబు చేయగా.. రాళ్లగూడకు రాలేదని చెప్పింది. తిరిగి పాల్మాకులకు కూడా రాకపోవడంతో ఆమె కోసం పలుచోట్ల వెతికారు. ఆచూకీ తెలియకపోవడంతో శుక్రవారం కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ధ్వజస్తంభం ప్రతిష్ఠాపన


గచ్చిబౌలి: కొండాపూర్ డివిజన్‌లోని శ్రీరాంనగర్ కాలనీలో శ్రీ విజయగణపతి, రాజరాజేశ్వరీ, శ్రీ సీతారామాంజనేస్వామి ఆలయంలో ధ్వజ స్తంభం ఏర్పాటు కార్యక్రమంను ఘనంగా నిర్వహించారు. జగద్గురు శంకరాచార్య, శ్రీ హంపీ విరూపాక్ష విద్యారణ్య మహా సంస్థాన పీఠాధిపతులు శ్రీ విద్యారణ్య భారతి స్వామి ఆధ్వర్యంలో జరిగిన మహోత్సవంలో శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు, మాదాపూర్ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షులు శ్రీనివాస్‌యాదవ్, నాయకులు బలరాం, ఆలయం అధ్యక్షులు ఎల్లారెడ్డి, రమేష్ యాదవ్ పాల్గొన్నారు.

తుక్కుగూడ సభకు తరలిరావాలి

కాంగ్రెస్ పార్టీ శేరిలింగంపల్లి ఇంచార్జ్ జగదీశ్వర్‌గౌడ్

శేరిలింగంపల్లి: కాంగ్రెస్ పార్టీ తుక్కుగూడలో శనివారం నిర్వహించే బహిరంగ సభకు శేరిలింగంపల్లి నుంచి పార్టీ శ్రేణులు భారీ తరలిరావాలని ఆ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ వి.జగదీశ్వర్ గౌడ్ పిలుపునిచ్చారు. సీఎం ఎనుముల రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించే బహిరంగ సభకు పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ, ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే హాజరవుతారని పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీగా తరలి వచ్చి విజయవంతం చేయాలన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ శ్రేణులు మధ్యాహ్నం 2 గంటలకు గచ్చిబౌలిలోని ఓఆర్ఆర్ నార్సింగి ఫ్లైఓవర్ నుంచి సభాస్థలికి వెళ్ళాలని సూచించారు.

మెడికవర్‌లో మెడిసిన్ లా అండ్ మెడికల్ నెగ్లిజెన్స్ సదస్సు


సదస్సులో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ విజయ్‌సేన్ రెడ్డి తదితరులు

మాదాపూర్: మాదాపూర్‌లోని మెడికవర్ ఆసుపత్రిలో శుక్రవారం ఇంటర్నేషనల్ ఆర్బిట్రేషన్, మీడియేషన్ సెంటర్ సంయుక్తంగా బ్యాలెన్సింగ్ రెస్పాన్సిబిలిటీ, మెడిసిన్ లా అండ్ మెడికల్ నెగ్లిజెన్స్ అనే అంశాలపై సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ విజయ్‌సేన్ రెడ్డి, తెలంగాణ ఉత్తరాఖండ్ రాష్ట్రాల మాజీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి రాఘవేంద్రసింగ్ చౌహాన్‌లు పాల్గొన్నారు, న్యాయనిపుణులు, ఆరోగ్య సంరక్షణ నిపుణులతో కూడిన ప్యానెల్ వైద్యపరమైన నిర్లక్ష్యం,ఆరోగ్య సంరక్షణ పద్ధతులను నియంత్రించే చట్టపరమైన విధానాలకు సంబంధించిన వివిధ అంశాలపై సమగ్రంగా చర్చించారు. కార్యక్రమంలో డాక్టర్ అన్నం శరత్ రెడ్డి, చీఫ్ లీగల్ ఆఫీసర్ ఇషాసిన్హ పాల్గొన్నారు.

యువకుడు..


శ్రావణ్‌కుమార్

శంషాబాద్ రూరల్: ఇంటి నుంచి వెళ్లిన ఓ యువకుడు అదృశ్యమైన ఘటన తొండుపల్లిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. తొండుపల్లి వాసి వుదారి శ్రావణ్ కుమార్ (26) ఈ నెల 4న కన్సల్టెన్సీ ఏజెంట్ ప్రశాంత్‌ను కలిసేందుకు వెళ్తున్నట్లు చెప్పి ఇంటి నుంచి బయలుదేరాడు. సాయంత్రం తన తల్లికి ఫోన్ చేసి తనకు రూ.రెండు లక్షల అప్పు ఉంది.. తన కోసం ఎవరూ వెతకవద్దని మెసేజ్ పంపాడు. గమనించిన కుటుంబ సభ్యులు ఫోన్ చేయగా.. స్విచ్ఛాఫ్ వచ్చింది. ఆచూకీ కోసం గాలించిన తెలియకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కొండా విశ్వేశ్వర్‌రెడ్డిని గెలిపించాలి



గచ్చిబౌలి: పేదవారిని ఆదుకునే మనసున్న కొండా విశ్వేశ్వర్‌రెడ్డిని గెలిపించాలని ఆయన సతీమణి సంగీతారెడ్డి కోరారు. శుక్రవారం కొత్తగూడలోని బొటానికల్ గార్డెన్‌లో బీజేపీ శేరిలింగంపల్లి ఇంచార్జీ రవికుమార్ యాదవ్‌తో కలిసి ఆమె వాకర్స్‌ను కలిశారు. జరగబోయే ఎన్నికలలో చేవెళ్ల అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డికి ఓటు వేయాలని ఆమె అభ్యర్థించారు. రవికుమార్ యాదవ్ మాట్లాడుతూ కొండా గెలిస్తే నియోజకవర్గాన్ని ప్రత్యేక నిధులతో అభివృద్ధి చేసేందుకు వీలుంటుందన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు ఆంజనేయులు, భాస్కర్‌రెడ్డి, శ్రీశైలం యాదవ్, రవినాయక్, ప్రసాద్, చందు తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు షురూ


బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ తదితరులు

శంషాబాద్: పట్టణంలోని 20 వార్డులో శ్రీలక్ష్మీనరసింహస్వామి తొమ్మిదో వార్షికోత్సవ బ్రహ్మోత్సవాలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్, మున్సిపల్ చైర్‌పర్సన్ సుష్మ, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఆర్. గణేశ్‌గుప్తా, పట్టణాధ్యక్షుడు డి. వెంకటేశ్‌గౌడ్ తదితరులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

9న గరికపాటి ప్రవచనాలు

రాజేంద్రనగర్: రాజేంద్రనగర్ సర్కిల్ పరిధి ఉప్పర్‌పల్లిలో గల రామాలయంలో ఈ నెల 9న గరికపాటి నరసింహా రావు ప్రవచనాలు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ ప్రతినిధులు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఆలయంలో ఉగాది పండుగను పురస్కరించుకొని గరికపాటి కాల మహిమ అనే అంశంపై భక్తులకు సందేశం ఇవ్వనున్నారని పేర్కొన్నారు. ఆలయ పునర్నిర్మాణంలో భాగంగా కార్యక్రమం నిర్వహిస్తున్నామని, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని వారు కోరారు.

వార్షికోత్సవం



రాయదుర్గం: అంకుర ఆస్పత్రిలోని 9ఎం ఫెర్టిలిటీ సెంటర్ వార్షికోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఖాజాగూడలోని అంకుర ఆస్పత్రిలోని 9ఎం ఫెర్టిలిటీ సెంటర్‌లో జరిగిన ప్రత్యేక సమావేశంలో డైరెక్టర్, హెడ్ డాక్టర్ శ్రీవాణి మాట్లాడారు. కార్యక్రమంలో ఆస్పత్రి వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

చంద్రమౌళీశ్వరునికి అభిషేకం

రాయదుర్గం: కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల గృహ సముదాయం గచ్చిబౌలిలోని జీపీఆర్ఏ క్వార్టర్స్‌లో కొలువుదీరిన రాజరాజేశ్వరి సమేత చంద్రమౌళీశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు వైభవంగా సాగుతున్నాయి. శుక్రవారం ఉదయం ఆలయంలో నిత్యోపాసన, బలిహరణ మహన్యాస పూర్వక అభిషేకాలు, మహాలక్ష్మీకల్పం, నీరాజన మంత్రపుష్పములు నిర్వహించారు. రాజరాజేశ్వరిమాతకు, చంద్రమౌళీశ్వర స్వామి వారికి అభిషేకం అనంతరం భక్తులకు దర్శనం కల్పించారు.

నేటి పూజలు



ఉత్సవాలలో భాగంగా చివరిరోజు శనివారం ఉదయం 8 గంటల మహాకుంభాభిషేకం, పూర్ణాహుతి, ఆచార్యపూజ, ఆశీర్వచనం వంటివి నిర్వహిస్తారు. రాత్రి 7 గంటలకు రాజరాజేశ్వరి సమేత చంద్రమౌళీశ్వరస్వామి వారి పల్లకిసేవ, ఊయల సేవ, పుష్పయాగం పూజలు చేస్తారు.

రోడ్డు ప్రమాదంలో గాయాలు


చికిత్స పొందుతున్న యువకుడు

మణికొండ: రోడ్డు దాటుతున్న ఓ గుర్తు తెలియని యువకుడిని వాహనం ఢీ కొట్టడంతో తీవ్ర గాయాలైన ఘటన నార్సింగి పోలీస్‌స్టేషన్ పరిధిలోని కాళీమందిర్ సమీపంలోని షాదాన్ కళాశాల వద్ద శుక్రవారం జరిగింది. నార్సింగి సీఐ హరికృష్ణారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. పోలీస్ అకాడమీ నుంచి కాళీమందిర్ వెళ్తున్న గుర్తు తెలియని వాహనం, షాదాన్ కళాశాల ఎదుట రోడ్డు దాటుతున్న ఓ యువకుడిని ఢీ కొట్టింది. దాంతో అతనికి తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే 108 అంబులెన్స్‌లో ఉస్మానియా ఆసుపత్రికి తరలించామని తెలిపారు. అతనికి సంబంధించిన వారు ఉంటే నార్సింగి పోలీస్‌స్టేషన్‌లో సంప్రదించాలని ఆయన కోరారు.

అగ్ని ప్రమాదం.. కాలిపోయిన ఫర్నీచర్

మియాపూర్: ఫర్నీచర్ దుకాణంలో అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ఘటన మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం చోటుచేసుకుంది. మెట్రో స్టేషన్ సమీపంలో న్యూ కాలనీ వద్ద జాతీయ రహదారి పక్కన ఫుట్‌పాత్‌ను ఆనుకుని పదుల సంఖ్యలో ఫర్నీచర్ షాపులున్నాయి. శుక్రవారం మధ్యాహ్నం ఓ షాపులో మంటలు రేగాయి. స్థానికులు గమనించి అగ్నిమాపక కేంద్రంకు సమాచారం అందించడంతో వారు సకాలంలో మంటలను అదుపుచేశారు. దీంతో చుట్టుపక్కల ఉన్న ఫర్నీచర్ షాప్ యజమానులు ఊపిరి పీల్చుకున్నారు. ఫర్నీచర్ దుకాణాల వెనుక ఖాళీ స్థలంలో చెత్తను కాల్చడంతో మంటలు సోఫాలు, మంచాలు, కుర్చీలకు అంటుకున్నాయి. సుమారు రూ.లక్ష 50వేలు నష్టపోయినట్లు బాధితులు తెలిపారు.